01ATP28_01ATP28.qxd 28-05-2023 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 29 మే 2023 పేజీలు : 04

నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి ఫ్లై ఓవర్ బ్రిడ్జి

- 15 నెలల్లో ప్రజా సహకారంతోనే పనులు పూర్తి చేశాం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి - కోలాహలంగా మారిన నూతన ఫ్లైవోర్

ప్రారంభానికి సిద్ధమైన నూతన ఫ్లైఓవర్

ఫ్లైఓవర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మే 28 ప్రభాతవార్త

అనంతపురంనగరంలో టవర్‌క్లాక్ వద్ద నూతనంగానిర్మించిన ఫ్లైవోర్ బ్రిడ్జి సోమవారం నుంచి నగర ప్రజలకు అందుబాటులోకి రానుంది. నగరంలోని పిటిసి వద్ద 1965లో నిర్మించిన ఫ్లైవోర్ బ్రిడ్జి శిథిలావస్తకు చేరుకోవడంతో నూతన బ్రిడ్జి నూతన ఆవస్యకత ఏర్పడింది. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బళ్లారి బైపాస్ నుంచి పంగల్‌రోడ్డు వరకు నాలుగు వరుసలరహదారి నిర్మాణ ఏర్పాటుకు కృషి చేశారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రూ.311 కోట్లు మంజూరు చేయించి, 2022 జనవరి 5న పనుల ప్రారంభానికి భూమి పూజ చేపట్టారు. బళ్లారి బైపాస్ నుంచి టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ రోడ్డు మీదుగా పంగల్ రోడ్డు వరకు నాలుగు వరుసల రహదారి పనులతో పాటు టవర్‌క్లాక్ వద్ద నాలుగు వరుసల ఫ్లైవోవర్ బ్రిడ్జి పనులను కూడా చేపట్టారు. రైల్వే ట్రాక్‌పై గతంలో ఎంపిగా పని చేసిన సమయంలో తనకున్న పరిచయాలతో త్వరితగతిన రైల్వే అధికారుల నుంచి అనుమతులు మంజూరు చేసే దిశగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన కృషి ఫలితంగా 15 నెలల వ్యవధిలోనే అనుమతు లురావడం పనులు ప్రారంభం కావడం, పనులు కూడా పూర్తి కావడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణం వల్ల చెన్నై నుంచి హైదరాబాద్ రెండు జాతీయ రహదారుల అనుసంధానం కూడా పూర్తి అయింది. ఇప్పటికే దాదాపుగా రోడ్డు పనులు కూడా పూర్తి కాగా ఫ్లైవోవర్ పనులు కూడా అందుబాటులోకి రానుండటం తోనగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సోమ వారం నుంచి ఫ్లైఓవర్ అందుబాటు లోకి రానుండటంతో వాటిని చూసేందుకు పెద్ద ఎత్తున నగర ప్రజలు తరలి రావడంతో, ఫ్లైవోర్ జనసంచారంతో కిటకిటలాడింది. పెద్ద ఎత్తున ప్రజలు సెల్ఫీలతో సంతోషాన్ని పంచుకునే ప్రయత్నంచేశారు. ప్రజా సహకారంతోనే 15 నెలల్లో పనులు పూర్తి అయ్యాయి. చేయాలన్న తపన ఉంటే పనులు పూర్తి అవుతాయనడానికి ఫోర్‌లైన్ నిర్మాణమే నిదర్శనం.

ఫ్లైవోర్ బ్రిడ్జిని 15 నెలల కాలంలోనే పూర్తి చేశాం

- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

నగరం మీదుగా చేపట్టిన ఫోర్‌లైన్ రోడ్డునిర్మాణం, ఫ్లైవోర్ బ్రిడ్జిని 15 నెలల కాలంలోనే గతంలో ఎక్కడా లేని విధంగా పూర్తి కావడంలో నగర ప్రజలు అందించిన సహకారమే కారణమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పని చేయాలన్న తపన, మంచి చేయాలన్న ఆలోచన ఉంటే ప్రజా సహకారం లభిస్తుందనడానికి ఈ పనులు 15 నెలల్లో పూర్తి కావడమే నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సహకారంమరువలేనిదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని పూర్తి చేశామన్నారు. అదే విధంగా నగరంలో రూ.650 కోట్లఓ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలోనే ఆ పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. ఆదివారం రాత్రి ఫ్లైవోర్ ప్రాంతాన్ని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. సోమవారం నుంచి నగర ప్రజలకు ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తుందన్నారు. అండర్ బ్రిడ్జి పనులు పూర్తి అయిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులు మీదుగా లాంఛనంగా పూర్తి స్థాయిలో ప్రారంభోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

టిడిపిలో నారా లోకేష్ ప్రకటన ప్రకంపనలు

- చేతులెత్తిన వారికే టికెట్లు అని నేను చెప్పలేదు - పలువురు నేతల్లో నిరాశ

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. నారా లోకేష్ కొందరిని నిరాశ పర్చగా, కొందరిని సంతోషంలో ముంచెత్తుతోంది. ప్రస్తుతం రాజమండ్రిలో తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం గతరెండు రోజులుగా పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం రోజు నారా లోకేష్ విలేకర్ల సమావేశంలో రాయలసీమ జిల్లాలో యువగళం పాదయాత్ర సక్సెస్ గురించి వివరించే ప్రయత్నం చేశారు. రాయలసీమజిల్లాల్లో యువగళం పాదయాత్ర ముగిసిన తర్వాత టీడీపీ అధికారంలోకి వస్తే రాయలసీమకు తెలుగుదేశం పార్టీ ఏం చేయాలన్నది రోడ్ మ్యాప్ ప్రకటిస్తామని నారా లోకేష్ ప్రకటించారు. ఇది బాగానే ఉంది. ఇదే సమయంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ యువగళం పాదయాత్ర సమయంలో కొందరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు, ఇతర టీడీపీ నాయకులను అభినందిస్తూ యువగళం పాదయాత్ర సభల్లో నారా లోకేష్ కొందరు నేతలు చేతులెత్తి కార్యకర్తలకు అభివాదం చేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల చేతిని నారాలోకేష్ పైకెత్తి ప్రశంసించిన విషయం అప్పట్లో పత్రికల్లో ఫోటోలు వచ్చాయి. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వచ్చే ఎన్నికల్లో వారికే టికెట్లని అందరూ అనుకున్నారు. చేతులు పైకెత్తిన టీడీపీ ఇన్‌చార్జ్‌లకు టికెట్లు దక్కుతాయని, అభిమానులు, అనుచరులు సంతోష పడ్డారు. అయితే నారా లోకేష్ తాజా ప్రకటనతో అలాంటి నాయకులకు నిరాశ కలిగింది. ఇంకా టికెట్లు ఆశిస్తూ తమ చేతులు పైకెత్తిన వారు, వారి అనుచరులు నారా లోకేష్ ప్రకటనతో తెగ సంతోష పడుతున్నారు. అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు పలువురు టీడీపీ నాయకులను చేతులెత్తి నారా లోకేష్ ప్రోత్సహించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి లాంటి కొందరు నాయకుల చేతులెత్తి యువగళం పాదయాత్ర సభల్లో నారా లోకేష్ ప్రజలకు అభివాదం చేసిన విషయం తెలిసిందే. ఈ విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనూ, ఉమ్మడి అనంతపురంజిల్లాలోనూ, ఉమ్మడి కర్నూలు జిల్లాలోనూ కొందరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల చేతులు ఎత్తి నారా లోకేష్ కార్యకర్తలను ఉత్సాహ పరిచిన విషం తెలిసిందే. ఇదే సమయంలో పెనుకొండ టీడీపీ ఇన్‌చార్జ్ బికె.పార్థసారథి లాంటి కొందరు నాయకుల చేతులను యువగళం పాదయాత్ర సభల్లో నారాలోకేష్ ఎత్తక పోవడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండలో టిడిపి టికెట్టు కోసం బికె.పార్థసారథితోపాటు సబితమ్మ ప్రయత్నిస్తున్నందునే అక్కడ నారా లోకేష్ ఎవరి చేతులు ఎత్తలేదని అప్పట్లో ప్రచారంసాగింది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌తోపాటు మరికొందరు టికెట్టు ఆశిస్తున్నప్పటికీ కొందరి నేతల చేతులను నారా లోకేష్ ఎత్తడం ద్వారా వారికే టికెట్టు దక్కుతుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆశించారు. అయితే తాజాగా నారా లోకేష్ ప్రకటనతో ఆ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నారాలోకేష్ పర్యటన అనంతపురం జిల్లాలో పూర్తి అయిన తర్వాత కొందరు టీడీపీ ముఖ్య నాయకులు టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకి ఫిర్యాదు చేయడం వల్లే టిడిపి అధి నేత చంద్రబాబునాయుడు ఆగ్రహానికి గురై యువగళం పాదయాత్ర సభల్లో ఎవరి చేతులు ఎత్త వద్దని, ఎవరికి టికెట్టు ఖరారు చేయవద్దని చివరల్లో అన్ని ఆలోచించి పార్టీ కోసం కష్టపడిన వారికి, గెలుపు గుర్రాలకు టికెట్లు ఇస్తామని టిడిపి అధినేత చెప్పడం వల్లే నారా లోకేష్ ఈ ప్రకటన చేశారని ప్రచారం సాగుతోంది.

రాజమండ్రిలో ఘనంగా మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టిన రోజు వేడుకలు

మాజీ మంత్రి పరిటాల సునీతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదినం సందర్భంగా ఆదివారం రాజమండ్రి నగరంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ది ఎత్తున టిడిపి నాయకలు, కార్యకర్తలు పాల్గొని పరిటాలసునీతకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్ష లు తెలియజేసిన వారిలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, టిడిపి నేతలు గుండుమల తిప్పేస్వామి, పరిటాల శ్రీరామ్, రాజమండ్రి నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కోనేరు మురళీ, పత్తికొండ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కెఈ శ్యామ్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు తదితరులు ఉన్నారు. అలాగే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

త్వరితగతిన అభివృద్ధి చేయండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, మే 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని శిథిలావస్థలో ఉన్న షాదీఖానాను పునఃప్రారంభించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కమిటీ సభ్యులకు సూచించారు. ఆదివారం షాదీఖాన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ, గత తెదేపా ప్రభుత్వ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని, మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. అందులో భాగంగా షాదీఖానా అభివృద్ధికి రూ.35 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకొని త్వరితగతిన అభివృద్ధి పరచాలని కమిటీ సభ్యులకు సూచించారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...

మండల కేంద్రమైన కొత్తచెరువులో షాదీఖానా నూతన కమిటీని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ ఛైర్మన్‌గా కోల్‌కార్ జాకీర్, వైస్ ఛైర్మన్ బి.తయ్యుబ్‌ఖాన్, కార్యదర్శిగా ఎం.ఆరీఫ్ అహ్మద్, ట్రెజరర్‌గా ఎస్.ఎం.బాబా, కమిటీ మెంబర్లుగా బి.అయ్యుబ్‌ఖాన్, బి.జబీవుల్లా, కె.జిలాన్‌ఖాన్, డి.నూర్‌బాషా, టి.అమీర్, అసదుల్లా, బాబా ఫక్రొద్దీన్, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, జిల్లా వ్యవసాయ మండల ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నాగరాజు, షాన్‌షేట్, సోమశేఖర్ రెడ్డి, పేయింటర్ కేశవ, వడ్డె భాస్కర, వడ్డె పాపన్న, వాల్మీకి శంకర్, యల్లప్ప, మారుతి, ఆవుల అశోక్, సుబ్బారావు, మైనారిటీ నాయకులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేకాలంలో నర్సరీ రైతులను ఆదుకుంటాం

మాజీ ఎంఎల్‌ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ

బత్తలపల్లి, మే 28 ప్రభాతవార్త

ఈదురు గాలులు, విద్యుత్ లైన్లు తెగిపడి నర్సరీ రైతులు లక్షల్లో నష్ట పోయారని, అటువంటి వారిని ప్రభుత్వం ఆధుకోవాలని మాజీ ఎంఎల్‌ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో గాలి వానకు నర్సరీలు ఎగిరిపోయి, విద్యుత్ లైన్లు తెగిపడి నర్సరీ మొక్కలు పూర్తిగా నష్టపోగా ఆనర్సరీలను ఆయన పరిశీలించి యజమానులతో నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వారికి ఈదురు గాలులు లక్షల్లో నష్టం తీసుకువచ్చాయన్నారు. ఈదురుగాలులకు షెడ్లు ఎగిరిపోవడంతో పాటు, నర్సరీ సామాగ్రి, మొక్కలు కాలిపోయాయన్నారు. నర్సరీ రైతులను ప్రభుత్వం వెంటనే ఆధుకోవాలని కోరారు. రాబోయే రోజులలో నర్సరీ యజమానులను తాను తప్పక ఆధుకుంటానని హమీ ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ వీరనారప్ప, బోయపాటి ఈశ్వరయ్య, మంజునాథ్ తదితరులు వున్నారు.

నర్సరీలను పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్‌ఏ గోనుగుంట్ల

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన యూపిఎస్సీ అబ్జర్వర్ ప్రవీణ్‌కుమార్

వివరాలు 4 లో

శకపురుషుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్ ఆశయాలు అనుసరణీయం

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్, మే 28 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శక పురుషుడని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభివర్ణించారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ కేక్‌కత్తించి అందరికీ తినిపించారు. అనంతరం ఎన్టీఆర్ జీవిత విధానాలను ఆయన వివరించారు. ఎన్టీఆర్ జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలు అనుసరణీయం అన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టీర్ ప్రభుత్వ ఉద్యోగిగా రాణించారన్నారు. సినిమా రంగానికి వన్నె తెచ్చిన ఎ న్టీఆర్ కళామతల్లికి చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన ఎన్టీఆర్ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచారన్నారు. అన్ని పాత్రలలో జీవించి నటించిన ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు అభిమాన కథానాయకుడుగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

శక పురుషునికి శతకోటి వందనం

ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాల వేస్తున్న తెదేపా నాయకులు

మాట్లాడుతున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగళ్ళి రాజు

డి.హిరేహాళ్ మే 28 ప్రభాతవార్త : శక పురుషునికి శతకోటి వందనం తెలువారి ఖ్యాతిని కీర్తించిన అందరి అభిమాని యుగ పురుషుడు, మహానుభావుడు ఎన్టీఆర్ శత జయంతి జరుపుకోవడం మన మందరం చేసుకున్న జన్మజన్మల పుణ్యమని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగళ్ళి రాజు కొనియాడారు. ఆదివారం తారక రామారావు శత జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో తెదేపా సీనియర్ నాయకుడు సుగ్గలప్ప, ద్వితీయ శ్రేణి నాయకులతో కలసి ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించి జోహర్లు తెలుపుతూ నినాదాలుచేస్తూ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవరణలో ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్నికి మహాపురుషుడు ఎన్టీఆర్ నిలువెత్తురూపమని అందుకే నేడు న్యూయార్క్ టైంస్క్వేర్ పైన 200 అడుగులు ఎత్తు 36 అడుగులు వెడెల్పుతో అరుదైన గౌరవం తెలుగు వ్యక్తి అయిన ఎన్టీఆర్‌కు దక్కడం గర్వించదగ్గ విషయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు ప్రాముఖ్యత, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిని ఘనత మన దివంగత ముఖ్యమంత్రి తారక రామారావుదని ఆయన శత జయంతి ప్రపంచదేశాల్లో జరుపుకోవడం తెలుగు ప్రజల ఘనతని ఆయన తెలిపారు. ఆ మహానేత అందించిన ఆత్మవిశ్వాసంతో ప్రపంచంలో ఎక్కడికెళ్ళిన మేము తెలుగు వారమని చెప్పుకునేలా చేసిన ప్రజానేత ప్రజల గుండెల్లో ఫదిలమైన జననాయకడిగా మిగిలి పోయారని ఆయన చెప్పారు. రాజకీయ మంటే తెలియన రోజుల్లో అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చిన వ్యక్తి ఎవరంటే టక్కున చెప్పే పేరు ఎన్టీఆర్ అని నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ సామాజిక వర్గాల్లో విద్యా ప్రమాణాలు మెరుగై ఎందరో ఉన్నత చదువులు చదివి ఉన్నత కొలవుల్లో ఉంటూ తమ కుటంబాలను అన్ని రంగాలందు ఈభివృద్ధి చేసుకొంటున్నారని ఆయన తెలిపారు. శక పురుషుడి శత జయంతి వేడుకల్లో తెదేపా శ్రేణులు మాకాశి మెంటేశులు, కురుబ కేశప్ప, దేవా, కనిగిరి వన్నూరుస్వామి, తిమ్మారెడ్డి, వెంకటస్వామి, దురగయ్య, గంటే వెంకటేశులు, శెట్రు విజయ్, మోహన్, సిద్ద, శివరాజ్, గోపాల్, రమేష్, హజార్, సునీల్ పాల్గొన్నారు.

యుగ పురుషుడికి ఘన నివాళి

ఎన్టీఆర్ శత జయంతిని జరుపుకుంటున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, మే 28 ప్రభాతవార్త : పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్) వద్ద మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల వెంకటేషులు ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 100వ జయంతి మహోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. మందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి ఘనంగా శతజయంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ క్లబ్‌గా ఉరవకొండ లయన్స్ క్లబ్

-అత్యధిక వైద్య శిబిరాలు నిర్వహించినందుకు గుర్తింపు

అవార్డు అందుకున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త : ఉరవకొండ లయన్స్ క్లబ్ ఉత్తమ క్లబ్ అవార్డును అందుకుంది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన లయన్స్ క్లబ్బుల రాష్ట్రస్థాయి సమ్మేళనం (లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషన్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 316 యానువల్ కన్వెన్షన్)లో అవార్డును క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్, కాబోయే క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ ఏ.కే.సింగ్ చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, ప్రతినిధులు చిట్టా శ్రీధర్, వై.ప్రభాకర్‌నాయుడు, టి.గణేష్‌బాబు, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, కె.బాలచంద్ర, యం.విశ్వనాథ్, సి.నాగేశ్వరరావు, బోయ సురేంద్రలు అందుకున్నారు. 2022-23 సంవత్సరంలో ఉరవకొండ క్లబ్ ద్వారా అత్యధికంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 550 మందికి పైగా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయించి చూపును ప్రసాధించడంతోపాటు క్లబ్ ద్వారా పర్మినెంట్ ఐ స్క్రీనింగ్ సెంటర్ ఏర్పాటుచేసి కంటి పరీక్షలు చేయించడంతోపాటు మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నందుకుగాను ఉత్తమ క్లబ్ అవార్డు వరించింది.

తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్

- టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు, భారీ కేక్ కటింగ్

ఎన్టీఆర్ చిత్రపటంవద్ద కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త : తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయ భాస్కర్, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, సీనియర్ నాయకులు సీతారాములు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, నెట్టం రాంబాబు, చాబాల ఎర్రిస్వామి, యేళ్ల తిమ్మప్ప తదితరులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించిన అనంతరం భారీ కేక్‌ను కటేచేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన పేదల కష్టాలు తెలిసిన నాయకుడని అందుకే ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే కూడు, గూడు, గుడ్డకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఎన్నో సంక్షేమ పదజకాలను అమలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంద్రావతి ఓబులేసు, సుధాకర్, సుంకన్న, నిమ్మల ప్రసాద్, వడ్డే బాబు, రమేష్, దాదాపీర్, మణిచౌదరి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో బిజెపి కార్యవర్గసమావేశం

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో బిజెపి కార్యవర్గ సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు బద్రి ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్‌కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో ఎన్నో పథకాలు ప్రజలకు అందించిందని, రైతులకు మన రా ష్ట్రానికి 10 వేల కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, సబ్సిడీ ద్వారా మన రాష్ట్రానికి ఎన్నో సేవలు ఎన్నో పథకాలను రకరకాల ప్రజలకు మంచి జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి 9 ఏళ్ల పాలనలో ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత బిజెపికే దక్కిందన్నారు. ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి మండల వ్యాప్తంగా తిరిగి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాల గురించి తెలియచేసి పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుని ముందుకు వెళ్లాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, జిల్లా నాయకులు వెచ్చెం రవి, గోవిందరెడ్డి, హరీష్‌గుప్తా, మండల యూత్ అధ్యక్షులు బి.రాజు, కిసాన్‌మోర్చా అధ్యక్షులు నాగభూషణం, నీరుగంటి అంజి, చంద్రశేఖర్, నాగరాజు, సురేష్, మారుతి, ఈశ్వర్, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోళసముద్రంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థులు కలుసుకున్న దృశ్యం

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త : మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వత రగతి 1996-97 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకుని వారి విద్యార్థి దశలో మెలిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, విశ్రాంత ఎంఇఒలు వేణుగోపాల్‌గుప్తా, కలీముల్లా, విశ్రాంత ఉపాధ్యాయులు కోదండరాము, విజయ్‌కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

యుగపురుషుడు అన్న ఎన్టీఆర్

- ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

కేక్ కోసి సంబరాలు జరుపుకుంటున్న తెలుగుదేశం నాయకులు

పెనుకొండ, మే 28 ప్రభాతవార్త : యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు పట్టణంలోని బికె.పార్థసారది తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిరన్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మడకశిర కూడాలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలతో ప్రత్యేక అలంకరణ చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శశిభూషణ్, బొక్సంపల్లి రామకృష్ణ, మాజీ ఎంపిపి కేశవయ్య, నాగరాజు, శ్రీనివాసులు, షౌకత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల సమ్మేళనం.. గురువులకు సన్మానం

పూర్వపు విద్యార్థుల కలయిక దృశ్యం

బొమ్మనహాళ్, మే 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని 1999-2000 సంవత్సరంలో బొమ్మనహాళ్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 10వ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం బొమ్మనహాళ్ హై స్కూల్ ఆవరణంలో పూర్వపు విద్యార్థుళ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేలనంలో గురువులు నిర్మలాబాయి, గల్లప్పరెడ్డి, హెరాల్డ్, ప్రస్తుత హెచ్ఎం రాజ్‌కుమార్ వీరిని పూర్వపు విద్యార్థులు దుశ్శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. మా గురువులు నేర్పిన విద్యతో ఈ రోజున ఈ స్థాయికి చేరామని, తల్లిదండ్రుల తర్వాత గురువులే దైవమని, గురువులు నేర్పిన విద్య, మంచి అలవాట్లే, వారి చూపిన దారిలోనే మేము నడిచి ఈరోజు ఇంతటి వారు అయ్యామని వారి ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని వారు కోరారు. అనంతరం గురువులు మాట్లాడుతూ.. మా శిష్యుల మంచితనమే ఈ రోజు భగవంతుడు ఆ స్థాయికి చేర్చాడని, భగవంతుడు ఎల్లవేళలా వారి కుటుంబాలను చల్లగా చూడాలని, మాకు అందిన గౌరవం ప్రతి గురువుకు అందాలని వారు కోరారు. సన్మానం అనంతరం విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కలిసి అల్పాహారం స్వీకరించి ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా 2023 పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పూర్వపు విద్యార్థుల తరుపున సన్మానించి బహుమతులు అందించినట్లు ఆర్గనైజర్లు అరెసముద్రం కృష్ణమూర్తి, కరిబసరెడ్డి, నాగరాజు, నరేష్‌లు తెలిపారు.

పశువులకు భీమా చేయించుకోండి

మండల ప్డవుఐద్యాధికారి వెంకటరెడ్డి

మండల పశువైద్యాధికారి వెంకటరెడ్డి

బొమ్మనహాళ్, మే 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని పాడిరైతులు వారి వద్ద ఉన్న పశువులకు, ఎద్దులకు, బర్రెలకు భీమా చేయించుకోవాలని మండల పశువైద్యాధికారి వెంకటరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ.. భీమా చేయించుకోవడం వల్ల రైతులు నష్టపోరని కొంత మొత్తం భీమా చెల్లిస్తే బ్యాంకు ద్వారా యజమాని ఖాతాల్లో డబ్బులు జమా అవుతుందన్నారు. ఆర్థికంగా యజమాని నష్టపోకుండా కాపాడేందుకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందని, రైతు ప్రతి సంవత్సరం భీమా చెల్లించి నష్టపోకుండా ఉండవచ్చన్నారు. రెండో పశువు కొనుగోలు చేయడానికి రైతుకు వెసులుబాటు కల్పిస్తుందని వారు అన్నారు. ఈ అవకాశాన్ని మండల పాడి పశువు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాల కోసం రైతు భరోసా కేంద్రాల్లో కానీ మండల పశువైద్యాధికారిని కానీ సంప్రదించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గోపాల మిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

అన్నవరంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సవిత

పెనుకొండ, మే 28 ప్రభాతవార్త : ఎన్టీ ఆర్ శత జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఎన్టీఆర్ కూడలి వద్ద ఉన్న సవితమ్మ తేదేపా కార్యాలయంలో యుగ పురుషుడు నందమూరి తారక రామారావు 100వ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు శ్రీరాములు యాదవ్, గుట్టూరు సూర్యనారాయణ, తోటగేరి సుబ్రహ్మణ్యం, కోనాపురం కేశవయ్య, వెంకటేష్, వడ్డి సురేష్, మీసాల శ్రీనివాసులు, సోము, బోయ లక్ష్మన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నవరంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రాంగణంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమర్‌రహే, జై తెలుగుదేశం.. జైజై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, మాధవనాయుడు, చంద్రమౌళి, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, రంగేపల్లి సర్పంచునరసింహమూర్తి, చంద్రబాబుల్‌రెడ్డి, త్రివేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో 12 మంది కోడిపందెందారులు

-రెండు పందెం కొళ్ళతోపాటు 8 ద్విచక్రవాహనాలు, 11సెల్‌ఫోన్‌లు, రూ.5 వేల నగదు స్వాధీనం

కోడిపందెం రాయుళ్ళను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కొత్తచెరువు, మే 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైలసముద్రం గ్రామంలో మల్లప్పకొండ సమీపంలోని ఖాళీ స్థలం నందు కోడి పందాలు ఆడుతున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నటుల కొత్తచెరువు ఎస్ఐ లింగన్న తెలియజేశారు. అందించిన సమాచారం మేరకు జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాలతో పుట్టపర్తి డిఎస్పి ఉత్తర్వుల మేరకు రూరల్ సిఐ జయనాయక్, కొత్తచెరువు ఎస్ఐ లింగన్న, బుక్కపట్నం ఎస్ఐ నరసింహుడులు తమ సిబ్బందితో కలసి ఆదివారం ఉదయం 08:00 గంటలకు ఆకస్మికంగా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడులలో 12 మంది జూదరులతో పాటు వారి నుండి 8 ద్విచక్రవాహనాలు, రెండు పందెం కోళ్ళు, రెండు కోడికత్తులు, 11 సెల్‌ఫోన్‌లు, రూ.5,190ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇంకా కొంత మంది పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని పట్టుకొని కోర్టుకులో హాజరుపరచనున్నట్లు తెలియజేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని, అట్టివారిపేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలియజేశారు.

క్వారీలు ఏర్పాటు చేస్తే అడ్డుకుంటాం

పుట్టపర్తిటౌన్, మే 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని నిడుమామిడిలో ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా క్వారీలు ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు హెచ్చరించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నిడుమామిడిలో ఉన్నత పాఠశాల, హరిజన కాలనీలకు సమీపంలో క్వారీలు ఏర్పాటు చేయాలని గుత్తేదారులు ప్రయత్నిస్తున్నారని, అదే జరిగితే కాలనీ వాసులతో పాటు పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఆర్‌డిఓ అక్కడ క్వారీలకు అనుమతి ఇవ్వరాదని ముక్తకంఠంతో అభ్యంతరాలుతెలిపారన్నారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ప్రభుత్వం అనుమతులు ఇస్తే ప్రజల కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఎన్‌టిఆర్ శతజయంతి సందర్భంగా పాలు, బ్రెడ్లు పంపిణీ

వృద్ధాశ్రమంలో బ్రెడ్లు పంపిణీ చేస్తున్న అల్లాబకాష్ దృశ్యం

పుట్టపర్తిటౌన్, మే 28, ప్రభాతవార్త : దివంగత ఎన్‌టిఆర్ శతజయంతి సందర్భగా అభిమానులు, జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాన సంఘం నాయకులు వృద్ధులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం ఎన్‌టిఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఆయ అభిమానులు పోస్టల్ అల్లాబకాష్, జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ పుట్టపర్తి మండల అధ్యక్షులు షామీర్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్యసాయి అనుగ్రహ వృద్ధాశ్రమంలో పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వార్డెన్ రామప్ప, అభిమానులు శ్రీకాంత్, శ్రీనివాసులు, సాయి, బాలు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యం, పర్యావరణ, దేశభక్తి ముఖ్యం

-జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు చాంద్‌బాషా

సమావేశంలో మాట్లాడుతున్న జాబిలి చాంద్‌బాషా

పుట్టపర్తిటౌన్, మే 28, ప్రభాతవార్త : దేశంలో మత సామరస్యం, పర్యావరణం, దేశభక్తి ఈ మూడు అంశాలపై అభ్యుదయ వాదులు, మేధావులుపని చేయాల్సిన అవసరం ఉందని జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం సాయి అరామం అతిథి గృహంలో రచయితల, పర్యావరణ వేత్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాబిలి చాంద్‌బాషా మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో ప్రధానంగా ఈ మూడు అంశాలపై ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక దేశంలో మత సామరస్యం, పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రోజురోజుకు క్షీణిస్తున్న పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మతకల్లోలాలు, ఉగ్రవాదం పెరిగిపోతున్నాయని, దీంతో దేశం అస్తవ్యస్తంగా మారకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు జిల్లా రచయితల సంఘం: తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పెనుకొండలో మత సామరస్యం, పర్యావరణం, దేశభక్తిని తెలిపే మిలాన్ పుస్తకావిష్కరణ ప్రముఖ రచయితల సమక్షంలో విడుదల చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఫారూఖ్‌ఖాన్, కల్లూరు రాఘవేంద్రరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శివన్న, పర్యావరణ వేత్త డాక్టర్ భస్కార్ నాయుడు, మాణిక్యం ఇషాక్, ప్రొఫెసర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి, కంబదూరు షేక్ నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.

నేడు యధావిధిగా స్పందన కార్యక్రమం

పుట్టపర్తిరూరల్, మే 28, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను స్వీకరించే "స్పందన" గ్రీవెన్స్‌ను సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా స్పందన గ్రీవెన్స్ చేపట్టడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఉదయం 09:30 గంటల నుండి కలెక్టరేట్‌లో స్పందన హాలులో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావున అర్జీదారులు తమ వెంట అర్జీతో పాటు ఆధార్ కార్డుతో, ఫోన్ నెంబర్‌ను తప్పనిసరిగా జతపరచాలని కలెక్టర్ కోరారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక దాడులు....

- ఆరోగ్య రక్షణలో వ్యాపారమే లక్ష్యంగా గుంతకల్లు ఆసుపత్రుల తీరు...- ఓ ఆసుపత్రిలో యేడాదికి 147 భ్రూణహత్యలు....- ఓ ఆసుపత్రికి అనుమతుల రిజిస్ట్రేషన్ లేమి.... వారు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు..- అధిక ఫీజులు వసూలు - తెల్లకాగితంపై బిల్లుల చెల్లింపుగా అక్రమ వసూళ్లు....

ఆర్‌డిఓ కార్యాలయంలో తనిఖీల నిర్వహణ సిబ్బందికి సూచనలు ఇస్తున్న దృశ్యం

గుంతకల్లు, మే 28 ప్రభాతవార్త : ప్రభుత్వ చట్ట నిభంధనల పాటింపుకు తిలోదకాలిస్తూ ఆరోగ్య రక్షణ వృత్తిలో వ్యాపార దృక్పతంగా ధనార్జనే లక్ష్యంగా గుంతకల్లు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్షల ల్యాబ్ నిర్వహణలో ప్రభుత్వ ఉత్తర్వులను భేఖాతరు తీరు వ్యవహారంను గుర్తించినట్లు ఆర్‌డిఓ జె.రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశాల మేరకు ఆయన పర్యవేక్షణలో రెవెన్యూ, ఆరోగ్యశాఖల అధికారుల బృందంతో గుంతకల్లు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మికంగా దాడులు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తమ బృందాలు ఆయా ఆసుపత్రులపై దాడులతో తనిఖీలు చేపట్టగా ప్రభుత్వ చట్ట నిభంధనల ఉత్తర్వులు భేఖాతర్‌గాను, ఆరోగ్య రక్షణలో వైద్య వృత్తి వ్యాపారంతో ధనార్జనే లక్ష్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణను గుర్తించామని ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రీతి నర్సింగ్ హోమ్ నందు ధరల పట్టిక తెలుగుభాషలో ప్రచురించ లేదని, రోగుల వైద్యంకు ప్రభుత్వ నిర్ధేశిత రుసుముల వసూళ్ల రశీదులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నట్లు, రశీదుల రికార్డు మెయింటెన్స్ చేయడం లేదన్న సత్యాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే స్వప్న నర్సింగ్ హోమ్‌లో ఫైర్ (అగ్నిమాపక) ఎన్‌టిసి సర్టిఫికెట్ వ్యాలిడిటీ ముగిసిందని, ధరల పట్టిక తెలుగుభాషలో లేదని, బిల్లులు కంప్యూటర్ రికార్డు నమోదు లేకుండా కేవలం తెల్లకాగితంపై రాస్తూ వసూలు చేస్తున్నారన్నారు. పి.సింధూ చిల్‌డ్రన్స్ నర్సింగ్ హోమ్‌కు ఫైర్ (అగ్నిమాపక) ఎన్‌ఒసి లేదని,ధరల పట్టిక తెలుగుభాషలో లేదని, అపరిశుభ్రతలకు నిలయంగా ఉందన్నారు. అలాగే లైఫ్‌లైన్ ఆసుపత్రిలో శ్యానిటేషన్ నిర్వహణ సరిగా లేదన్నారు. కె.బి.హాస్పిటల్‌కు సంబందించి ఫైర్ (అగ్నిమాపక) ఎన్‌ఒసి వ్యాలిడిటీ ముగిసినట్లు, పార్కింగ్ స్థలం లేదని, మరుగుదొడ్లు అపరిశుభ్రతగా ఉండటం గుర్తించామన్నారు. ఆర్.టి. గుప్త హాస్పిటల్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్‌ఒసితో పాటు బయో మెడికల్ వేస్ట్ ఎన్‌ఒసి లేదని, ల్యాబ్ టెస్టుల ధరలు తెలుగుభాషలో లేదన్నారు. ప్రకాష్ డెంటల్ హాస్పిటల్ వారు తమ సిబ్బంది విధులను అడ్డగిస్తూ సదరు వైద్యుడు దురుసుగా ప్రవర్తించడం జరిగిందన్నారు. సుమంత్ ఆర్థోపెడిక్ సెంటర్‌లో బయో మెడికల్ వేస్టేజ్ (ఎన్‌ఒసి) సర్టిఫికెట్, ధరల పట్టిక ప్రదర్శన, ఇన్ పేషెంట్ రికార్డుల నమోదు లేదని, మరుగుదొడ్ల నిర్వహ

ఎన్టీఆర్‌వల్లే బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం
- శతజయంతి వేడుకల్లో టిడిపి శ్రేణులు

ఓబుళదేవరచెరువు, మే 28, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే దాన్ని అమలు చేసి ఆ వర్గాలకు రాజ్యాధికారం పరిచయం చేసిన మొట్ట మొదటి వ్యక్తి ఎన్టీఆర్ అని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రం, కొండకమర్లలోని టిడిపి కార్యాలయాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కోక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొండకమర్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిని రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి తెలుగు దేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. విప్లవాత్మక ఆలోచనలకు సంచలన నిర్ణయాలకు మారుపేరుగా నిలిచి బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేసి రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిన తొలి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా తన నటనా చాతుర్యంతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్ నిలిచిపోయాడన్నారు. తెలుగు వారి కీర్తిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన జీవితం అందరికి ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, సర్పంచ్ శంకర్‌రెడ్డి, టిఎన్‌టి యుసి నిజాం, మాజీ కన్వీనర్లు రాజారెడ్డి, రామానాయుడు, టిడిపి నాయ కులు తుమ్మల మహబూబ్‌బాష, పెస్ట్ కంట్రోల్ ఆంజనేయులు, గంగాద్రి, శంకరయ్య, వార్డు మెంబర్ అంజి, మండోజి ఆరిఫ్‌ఖాన్; మస్తానమ్మ, ఆఖీలా, ముంతాజ్, సౌదీ నాగరాజు, కుమార్‌రాయల్, అబ్లుహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

శతజయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

తాడిపత్రిరూరల్, మే 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పుట్లూరురోడ్డులో వున్న ఎఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం 1994-97 డిగ్రీ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులైన జాన్ సురేష్, పుల్లయ్య, ఆకుల చిన్ననాగిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అప్పటి డిగ్రీ అధ్యాపకులైన నరసింహారెడ్డి, చల్లమారెడ్డి, సుబ్బరాయుడు, కృష్ణారెడ్డి, దస్తగిరి, రమణారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అప్పట్లో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన మహబూబ్‌బాషతో పాటు మృతి చెందిన అధ్యా పకు లు, విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం జె.సి నాగిరెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మంచి ప్రయోజకులు కావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. తాము అప్పట్లో బోధించిన విద్య వల్ల చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థానాల్లో వుండడం గర్వకారణమన్నారు. అప్పట్లో వయసు రీత్యా కొంత మంది విద్యార్థులు అధ్యాపకులతో కలిసిమెలిసి వున్నా న్ను, విభేదించినా వారు చెప్పిన పాఠాలు, సలహాలు పాటించి అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. అనంతరం వారికి శాలువా కప్పి మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులందరూ ఒకరి కొకరు పరి చయాలు చేసుకుని వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారు ఎక్కడెక్కడ ఉద్యోగాలు చేస్తున్నది, తమ పిల్లలు ఏమి చదువుతున్నారు అన్న విషయాలను తెలుసుకున్నారు. చాలా సంవత్సరాల తరువాత ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల పాత జ్ఞాపకాలు తిరిగి గుర్తుకు వస్తు న్నాయని వారు పేర్కొన్నారు. అనంతరం అందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఎ.రంగనాయకులు, శ్రీధర్‌రెడ్డి, రోశిరెడ్డి, కృష్ణారెడ్డి, శివలింగారెడ్డి, నాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, తులసీదాస్, శ్రీని వాసరెడ్డి, దామోదర్, నరసింహారెడ్డి, పెద్దయ్య, రాజశేఖర్‌రెడ్డి, చెన్నారెడ్డితో పాటు దాదాపు 70 మంది పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పుట్టగతులు ఉండవ్.. !
- బిడి కార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

కదిరి, మే 28 ప్రభాతవార్త

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని వలిసాబ్‌రోడ్, నిజాంవలి కాలనీలో స్థానిక సిఐటియు నాయకులతో కలిసి పర్యటించి బిడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఓబులు ముందు వెల్లబోసుకున్నారు. ప్రనభుత్వం నుంచి తమకు ఎటువంటి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిడి కార్మికులుగా పని చేస్తూ అప్పుల పాలు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అనంతరం ఓబులు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడి కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. పట్టణంలో బిడి కార్మికుల కోసం ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, కార్మికులందరికీ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. బిడి కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యల కసం రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు పోరుబాట నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాజుద్దీన్, రామ్మోహన్, ముస్తక్, బాబ్‌జాన్, జిఎల్ నరసింహులు, ఫజిల్ తదిత రులు పాల్గొన్నారు.

బిడి కార్మికులతో మాట్లాడుతున్న ఓబులు

తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వెబ్ కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటు

తాడిపత్రిరూరల్, మే 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వెబ్ కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలేంద్రకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష (పాలిసెట్) 2023లో ఉత్తీర్ణత పొంది ర్యాంకు సాధించి, పాలిటెక్నిక్‌లో చేరాలనుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థుల కొరకు తాడిపత్రి పాలిటెక్నిక్ కళాశాలలో తొలిసారిగా వెబ్ కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలిసెట్-2023లో ర్యాంకు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 25 నుండి జూన్ 1వతేదీలోపు ఆన్‌లైన్‌లో ప్రాసెస్సింగ్ ఫీజు ఒసి, బిసిలు 700 రూపాయలు, ఎస్‌సి, ఎస్‌టిలు 250 రూపాయలు చెల్లించి రశీదు పొందాలన్నారు. విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో పాటు 3 సెట్ల జిరాక్స్ కాపీలతో ఈ నెల 29 నుండి జూన్ 5వరకు వారి ర్యాంకుల ప్రకారం దృవపత్రాల పరిశీలన కొరకు తాడిపత్రి ఆటోనగర్ సమీపలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హాజరు కావాలన్నారు. హాజరయే వారు ప్రాసెసింగ్ ఫీ రశీదు, పాలిసెట్ హాల్‌టికెట్, ర్యాంకు కార్డు, ఎస్ ఎస్ ఎస్ మార్క్‌లిస్టు, 4 నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫి కెట్, ఇడబ్ల్యు ఎస్ సర్టిఫికెట్, ఆదాయ దృవీకర ణపత్రం, శాశ్వత కుల దృవీకరణ పత్రం, టిసి తదితర వాటిని తీసు కరావాలన్నారు. అయితే ఎస్‌టి అభ్యర్థులు అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మరియు ప్రత్యేక క్యాటగిరి అభ్యర్థులు (ఎన్‌సిసి/ స్పోర్ట్స్, పిహెచ్) విజ యవాడలో హాజరు కావాల్సి వుంటుందన్నారు. మరింత సమాచారం కొరకు 9493773778ను సంప్రదించాలన్నారు. తాడిపత్రి పట్టణంలో పాలి సెట్ కౌన్సిలింగ్ సదుపాయం కల్పించిన టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సి.నాగ రాణికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియచేశారు. తాడిపత్రి పట్టణ మరియు పరిసర ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

తాడిపత్రి పాలిటెక్నిక్ కళాశాల

గ్రంథాలయానికి ప్రబోధానంద సేవాసమితి ఆధ్వర్యంలో గ్రంథాల వితరణ

ఓబుళదేవరచెరువు,

మే 28, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శాఖా గంథ్రాలయానికి ప్రబోధానంద సేవాసమితి ధర్మవరం ఆధ్ వర్యంలో ఆదివారం 32 ఆధ్యాత్మిక గ్రంథాలను వితరణగా అందచేసినట్లు గ్రంథాలయ అధికారి రాజబాబు తెలియచేశారు. సమితి సభ్యులు ప్రసాద్, బాలక్రిష్ణ, నాగరాజు, చంద్రశేఖర్, ఆశోక్, రామ చంద్రలు భగవద్గీతతో పాటు మరో 32 గంథ్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠకులు అధ్యాధ్మిక పెంపొ ందించు కొనేందుకు, గీతాసారంశాలను వివరంగా తెలుసుకునేందుకు గ్రంథాలను అందచేశామన్నారు.

గ్రంథాలయ అధికారికి పుస్తకాలను అందిస్తున్న సమితి సభ్యులు

జీవో నెంబర్ 27ను రద్దు చేయాలి
జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు వై.వాసుదేవరెడ్డి

కదిరి, మే 28 ప్రభాతవార్త

ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 27ను రద్దు చేసి హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులరైజేషన్ చేయాలని యూనిటేట్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు వై.వాసుదేవరెడ్డి, చెన్నకేశ వరెడ్డిలు డిమాండ్ చేశారు. ఆదివారం పట్ట ణంలోని స్థానిక ఎన్జీఓ హోంలో కదిరి తాలూకా కమిటీని వారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో వివిధ రకాల అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనియన్ బలోపేతం చేసి హెల్త్ అసిస్టెంట్లకు గుదిబండగా మారిన జీవో నెంబర్ 27ను రద్దు అయ్యే విధంగా యూనియన్ తరుపున కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కదిరి తాలూకా గౌరవాధ్యక్షులు జీఎల్ నరసింహులు, అధ్యక్షులుగా సూర్యనా రాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి కోశాధికారి ధనుంజయ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నిజాముద్దీన్, సుధాకర్‌రాజు, ఉమామహేష్, చాంద్‌ఖాన్, జాయింట్ సెక్రెటరీలు ప్రతాప్‌రెడ్డి, జయరామ్, వై.నరసింహులులను ఏకగ్రీవంగా ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షులు, ఉపాధ్య క్షులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడు తూ.. సిఐటియు అనుబంధ సంస్థ అయిన యూనిటెడ్ మెడికల్, అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్‌లోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉంటామ న్నారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు, సిఐటియు నాయకులు సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో నాయకులు

తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు విజయవంతం

తాడిపత్రిఅర్బన్,

మే 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో జరిగిన 1వ రాయలసీమ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు విజయవంతంగా ముగిశాయి, ఈ పోటీలకు కడప, కర్నూల్, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాలకు చెందిన దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి తెలిపారు. రెండు రోజుల పాటు హోరాహోరీగా జరిగిన పోటీల్లో కడప జిల్లా మొదటి స్థానం, అనంతపురం జిల్లా రెండవ స్థానం, కర్నూల్ జిల్లా మూడవ ఛాంపియన్‌షిప్ స్థానం సాధించాయి. మరో పోటీలో నెల్లూరు జిల్లా మొదటి స్థానం సాధించగా, కడప జిల్లా రెండవ ఛాంపియన్‌షిప్, అనంతపురం మూడవ ఛాంపి యన్‌షిప్ సాధించాయి. పోటీలను ప్రార ంభించిన తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పోటీల్లో గెలుపొందిన వారికి 50 వేల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు. ఇందులో భాగంగానే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి 25 వేల రూపాయలు, రెండవ బహుమతి 15 వేల రూపాయలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలు మొత్తం 50 వేల రూపా యల నగదు బహుమతులు అంద చేశారు. ఈ బహుమతులను తాడిపత్రి మున్సి పల్‌వైస్‌చైర్మన్లు అబ్దుల్‌రహీం, సరస్వతిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి కౌన్సిలర్లు మల్లికార్జున, విజయ్‌కుమార్, రాగే జ్యోతి, నాయకులు లక్ష్మీరెడ్డి, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందచేస్తున్న వైస్‌చైర్మన్లు

తారకరాముని శతజయంతి వేడుకలు

పుట్లూరు, మే 28 ప్రభాతవార్త

విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడు, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న తారకరాముని శతజయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఎన్‌టి రామారావు తెలుగువారి గుండెల్లో చిరకాలం నిలిచిపోయారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కులశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, ఓబళనాయుడు, బ్రహ్మయ్య, రవి, శివనారాయణరెడ్డి, రామతీర్థమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నేడు భారీ బైక్ ర్యాలీ జయప్రదం చేయండి
- వైసిపి నాయకులు బట్టి హైదర్‌వలి

నల్లచెరువు, మే 28, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేటితో ప్రమాణం చేసి 4 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నేడు కదిరి టౌన్ ఆర్ అండ్ బి బంగ్లా నందు ఉదయం 8:30 గంటలకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున నల్లచెరువు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు , గృహ సారథులు, వాలంటీర్‌లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి సీనియర్ నాయకులు బట్టి హైదర్‌వలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బట్టి హైదర్‌వలి

ముస్లిం స్మశానవాటిక పట్టాను అందించిన ఎమ్మెల్యే

నల్లచెరువు,

మే 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అల్లుగుండు గ్రామం నందు ముస్లిం స్మశానవాటికు కేటాయించిన ప్రభుత్వం స్థలం పట్టాను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి మైనార్టీ సోదరులకు ఆదివారం అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముస్లిం సోదరుల పక్షపాత ప్రభుత్వమని, మైనార్టీలకు తన ప్రభుత్వంలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. మైనార్టీల కోససం అనేక పథాకలను తీసుకువచ్చి వారి సామాజిక ఆర్థిక పురోగతికి తోడ్పడుతన్నారన్నారు. మరి ఈనాడు అల్లుగుండు ప్రాంతంలో సర్వే నెంబర్ 214 నందు దాదాపు రూ. 2కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ముస్లిం స్మశానవాటికకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్మశాన వాటికకు చట్టభద్రత కల్పిస్తూ రాబోవు రోజుల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా కబ్జాదారుల నుండి కాపాడి ముస్లిం సోదరుడకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్దాల కాలం నుండి ముస్లిం స్మశానవాటిక లేక ముస్లిం సోదరులు చాలా ఇబ్బందులకు గురవుతుండేవాళ్ళమని, మరి ఈనాడు కోట్ల విలువ చేసే భూమిని ఎమ్మెల్యే మా మీద దయ ఉంచి ముస్లిం స్మశానవాటికకు కేటాయించినందుకు వారికి రుణపడి ఉంటామని తెలిపారు.

ముస్లిం సోదరులకు పట్టాను మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే

కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

తనకల్లు, మే 28, ప్రభాతవార్త:

కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలంటూ తనకల్లు మండల కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సదస్సు కార్ యక్రమానికి కౌలు రైతుల సంఘం అధ్యక్షులు కామ్రేడ్ ఏ.కాటమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇతరులు భూములు కౌలుకు సాగు చేసుకుంటున్నా రైతులుందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కౌలు రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా 90 శాతం రాయితీతో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ఇవ్వాలని, రైతు భరోసా కేంద్రం పథకం వర్తించాలని, ఇన్సూరెన్స్, వ్యవసాయ సబ్సీడి, పంట నష్టం పరిహార కౌలు రైతులకు అందేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి లేని పక్షంలో కౌలు రైతులు సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అలుపెరగని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి జివి రమణ, అధ్యక్షులు హను మంత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఇక్బాల్, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కమతం కాటమయ్య, కోశాధికారి శివకుమార్, నర్సమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులుమధు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, మే 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డులో వున్న అగాపే వృద్ధాశ్రమంలో ఆదివారం కమలపాడు గ్రామానికి చెందిన రాజు తన కుమారుడు జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు బత్తుల సొలోమోన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు కుటుంబసభ్యులతో పాటు ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

డ్రైనేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్న శ్రీరాములపేటవాసులు

తాడిపత్రిఅర్బన్,

మే 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీరాములుపేటలో కొన్ని రోజులుగా డ్రైనేజి సమస్య తలెత్తడంతో పాటు తాగునీరు కలుషితమవుతుండడంతో కాలనీ వాసులు మున్సిపాలిటీపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద ఎక్కువగా వుందని, తాగునీరు కలుషిత మవుతున్నాయని కాలనీవాసులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీలోని ఏ అధికారికి చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. చర్చి స్కూల్ నుండి అన్నపూర్ణ థియేటర్ వరకు ఇలాగే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే దీనికి పరిణామం ఎదుర్కొంటారని సుంకులమ్మపాలెంకు చెందిన ప్రజలు వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు.



బయటకు వచ్చిన మురుగు నీరు

నేటి నుండి విత్తన వేరుశనగ పంపిణీ
- ఏఓ ఇలియాజ్ అహమ్మద్

ఓబుళదేవరచెరువు, మే 28, ప్రభాతవార్త : నేటి(సోమవారం) నుండి విత్తన వేరుశనగను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహమ్మద్ ఒక ప్రకటనలో తెలియచేశారు. గత వారం రోజుల నుండి విత్తనం కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు విత్తన పంపిణీ జరుగుతుందన్నారు. విత్తనం కావాల్సి ఉండి రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ఉంటే సంబంధిత జిరాక్స్ ప్రతాలను తమ పరిధిలోని ఆర్బీకే లలో నమోదు చేసుకోని విత్తనం పొందవచ్చునన్నారు.

నేడు భారీ బైక్ ర్యాలీ జయప్రదం చేయండి
- వైసిపి నాయకులు బట్టి హైదర్‌వలి

నల్లచెరువు, మే 28, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేటితో ప్రమాణం చేసి 4 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నేడు కదిరి టౌన్ ఆర్ అండ్ బి బంగ్లా నందు ఉదయం 8:30 గంటలకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున నల్లచెరువు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు , గృహ సారథులు, వాలంటీర్‌లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి సీనియర్ నాయకులు బట్టి హైదర్‌వలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బట్టి హైదర్‌వలి

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు

కదిరి, మే 28 ప్రభాతవార్త

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేం పార్టీ నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు సమాజమే, ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగయ్య, కొయ్య రాజేంద్ర నాయుడు, పర్వీన్‌భాను, ఖాదర్ బాషా, హనుమంతు, గంగులప్ప తదితరులు పాల్గొన్నా రు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళుల ర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వజ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

కదిరి, మే 28 ప్రభాతవార్త

వజ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో వృద్ధులకు కంటి శస్త్ర చికిత్స పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వజ్ర ఫౌండేషన్ అధినేత బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి పాల్గొని వృద్ధులకు కంటి అద్దాలను అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ జేశారు. అనంతరం వృద్ధులను ప్రత్యేక బస్సులో బెంగుళూరు వైద్య శాలకు పంపారు. ఈ కార్యక్రమంలో వజ్రఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సలహాలు ఇస్తున్న వజ్రభాస్కర్‌రెడ్డి

నందమూరి తారక రామారావు శత జయంతి సంబరాలు

నంబులపూలకుంట,

మే 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి నందు క్లస్టర్ ఇన్‌చార్జ్ దండేరవి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 100 జయంతి సందర్భంగా కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్ర సాద్ ఆదేశానుసారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనా ఈ అధ్యక్షులు అజ్మతుల్లా, ఆర్‌టిఎస్ కదిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ దండే

04ATP28_04ATP28.qxd 28-05-2023 PM 11:11 Page 1

కళారూపాలతో సీమ ప్రజా చైతన్యం
- రాయలసీమ మహాకవి సమ్మేళనంలో ప్రముఖ కవి జెట్టి జయరాం

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో విభిన్న కళారూపాలతో సీమ ప్రజలను చైతన్యవంతం చేయాలని ఏడవ రాయలసీమ మహాకవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రముఖ కవి జెట్టి జయరాం పిలుపునిచ్చారు. పోరాటాలతోనే రాయలసీమ సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన అధ్యయన అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాల వేదిక రాయలసీమ సమస్యలు భవితవ్యంపై కవి సమ్మేళనం జరిగింది. కేంద్ర, సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత, కార్యక్రమ సమన్వయ కర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి అధ్యక్షత వహించారు. సీమ ప్రజా ఉద్యమాలకు చేదోడుగా సాంస్కృతికోద్యం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చికాగో నుంచి జయదేవ్, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, జనసాహజతీ, సూర్యసాగర్, రైతు నాయకులు లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక కన్వీనర్ అరుణ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య కేతు విశ్వనాథరెడ్డికి ఈ సందర్భంగా నివాళి అర్పించి, వారి సాహితీ సేవలను కొనియాడారు. కవి సమ్మేళనంలో సీమలోని విభిన్న సమస్యలపై కవులు కవితాగానం చేశారు. కరువులు, వలసలు, సాగునీటి సమస్యలు, వికేంద్రీకరణ, రైతాంగ సమస్యలు, ఉపాధిలేమి, పరిశ్రమల లోటు, చేతివృత్తుల, మహిళల సమస్యలు తదితర అంశాలపై కవితలు ప్రతిబింబించాయి. వాసంతి, రవికుమార్, రాజశేఖర్‌రెడ్డి, నిర్మలలు కవి సమ్మేళనం సమన్వయం చేశారు.



ఆన్‌లైన్‌లో మాట్లాడుతున్న కవులు



ప్రముఖ కవి జెట్టి జయరామ్

కాపు సంక్షేమ భవిష్యత్‌పై కార్యచరణపై సమీక్ష

అనంతపురం కల్చరల్, మే 28 ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో కాపు సంక్షేమ సేన ఎలా ముందుకు పోవాలి.. కాపు సామాజిక వర్గం అభ్యున్నతి కోసం ఎలా ప్రణాళిక రచించాలన్న భవిష్యత్ కార్య చరణపై కాపు సంక్షేమ సేన నేతలు సమీక్షించారు. ఆదివారం పాలకొల్లులోని ఆడబాల గార్డెన్స్‌లో రాష్ట్ర కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య,రాష్ట్రకార్యనిర్వహక అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షలో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ గ్రంధే దివాకర్, అనంతపురం జిల్లా అధ్యక్షులు కాశెట్టి సంజీవరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, సత్యసాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డగిరి శ్యాంకుమార్, రైతు విభాగం నాయకులు నాగేంద్ర తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కాపు, బలిజ, ఒంటరి తెలగ సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా, విద్య, వైద్య, ఉద్యోగపరంగా అభ్యున్నతి కోసం కార్యచరణ రూపొంది స్తామన్నారు. అలాగే ప్రస్తుత రాజకీయ సమీకరణలో భాగంగా కాపు సంక్షేమ సేన పాత్ర జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను సీఎం అభ్యర్థిగా ఎన్నుకోవాలనే అంశాలను విపులంగా చర్చించినట్లు తెలిపారు. అనంతరం కాశెట్టి సంజీ వనాయుడు మాట్లాడు తూ.. రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఏర్పాటు చేసిన సమీక్షలో తీర్మా నించిన అంశాలను వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు, అన్ని జిల్లాల కోఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని, రాబోయే ఎన్నిక ల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపు బలిజలు, అన్ని సంఘాలను సమావేశపరిచి కలిసికట్టుగా రాజ్యాధికారం సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించుకుని జనసేనాని పవన్‌కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దన్న పాత్ర పోషించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న కాపు సంక్షేమ సేన నేతలు

ప్రజాభ్యున్నతికి చంద్రబాబునాయుడు కృషి
- టిడిపి వైద్య, ఆరోగ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జావీద్
- రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయమే మా లక్ష్యం

పామిడి, మే 28 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజాభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని టిడిపి వైద్య, ఆరోగ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జావీద్ కొనియాడారు. రాజమహేంద్రవరంలో ఈనెల 27, 28న జరిగిన మహానాడు టిడిపి చరిత్రలో మైలురాయి లాంటిదని ఆపార్టీ వైద్య, ఆరోగ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జావీద్ ఆదివారం 'ప్రభాతవార్త'కు తెలిపారు. టిడిపి హయంలో రాష్ట్రాభివృద్ధి ప్రజాభ్యున్నతికి చంద్రబాబునాయుడు చేసిన కృషి అమోఘం అన్నారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విభాగాన్ని బలోపేతం చేస్తూనే రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎళ్ళవేళలా అండగా ఉంటుందని తెలియజేస్తూ ఎన్టీఆర్ ట్రస్టు ద్వార టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని భవిష్యత్తు టిడిపిదే అని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించి చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావటం తథ్యమన్నారు. మహానాడులో వైద్య, ఆరోగ్య విభాగం అందించిన ఆరోగ్య సేవలపై కార్యకర్తల నుండి విశేష స్పందన లభించిందని ఈనేపథ్యంలో రామ్మోహన్ నాయుడు, వర్లరామయ్య, ధీపక్‌రెడ్డి, బొండా ఉమా, షరీఫ్ లాంటి వారంతా మమ్మల్ని అభినందించటం శుభపరిణామం అన్నారు. మహానాడు మెడికల్ క్యాంప్‌లో వైద్య, ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రవిరాంకుమార్, డాక్టర్ సి.హెచ్.శ్రీనివాస్, డాక్టర్ సురేష్, డాక్టర్ చౌందరీ, డాక్టర్ హేమంత్‌రావు, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు ఆరోగ్య సేవలను అందించటం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జావీద్ వెల్లడించారు.

మహానాడు మెడికల్ క్యాంప్‌లో డాక్టర్ జావీద్.

మహోన్నతుడు ఎన్టీఆర్

పామిడి, మే 28 ప్రభాతవార్త

సినీరంగంలో ప్రత్యేకమైన గుర్తింపును పొంది తెలుగుదేశంపార్టీని స్థాపించి రాజకీయా ల్లోకి వచ్చిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన ఎన్టీఆర్ ప్రజాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహోన్నతుడని ఆపార్టీ నాయకులు కొనియాడారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ఆయన విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రేస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్ ప్రజల అభిమానంతో అధికారాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్టీఆర్ చేసిన సేవలు రాజకీయాలకే వన్నెతెచ్చాయని తెలిపారు. మద్యపాన నిషేదం, రెండు రూపాలకు కిలో బియ్యం తదితర పథకాలను తీసుకొచ్చి నిరుపేదల సంక్షేమానికి పాటుపడ్డ మహనేత ఎన్టీఆర్ అంటూ ప్రతిఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిడిపిని మరింత ముందుకు తీసుకెళ్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో పార్టీని గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎన్టీఆర్ వీరాభిమాని, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు వాల్మీకి గోపాల్ ఆయన విగ్రహం చుట్టూ బంతిపూలతో ప్రత్యేకంగా అలంకరించి టిడిపి జెండాలను ఏర్పాటు చేయటం పలువురిని ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాళ్యం నారాయణస్వామి, మహమ్మద్ రఫీ, కొట్టం మాలిక్, జింకల సంజీవ, బాబు, కరూరు శివశంకర్, కండ్లపల్లి శ్రీనివాసులు, రామలింగారెడ్డి, తిమ్మప్ప, పి.కొండిపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు.

మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలు

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదినం సందర్భంగా రాజమహేంద్ర వరంలో సునిత మ్మని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంత అర్బన్ బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్, మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ మోహన్, శ్రీనివాసులు, మణికంఠబాబు, చెక్కా నాగేంద్ర, వడ్డే మణి, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్‌రెడ్డి, ఇస్మాయిల్, సాయిబుద్దీన్, నాగ భూయషణంగౌడ్, వడ్డే వెంకటరాముడు, డిష్ ప్రకాష్, బెస్ట్ పవన్‌కుమార్, వెంకటప్ప, లక్ష్మినరసింహ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలపిన దండు

శింగనమల, మే 28 ప్రభాతవార్త

మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలు రాజమహేంద్ర వరంలోని బివిఆర్ కన్వెన్షన్ హాల్‌లో అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసులరావు, పరిటాల శ్రీరామ్, గంటా, రవితేజ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకలు రాయల్ మురళీ, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, దేరంగుల శంకరయ్య, దండు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దండు శ్రీనివాసులు

ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో డేగల

శింగనమల, మే 28 ప్రభాతవార్త

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా రాజమహేంద్ర వరంలోని కోటిపల్లి బస్టాండ్ పరిధిలో ఎన్టీఆర్ విగ్రహానికి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, తెలుగు యువత నరేంద్రకుమార్, వడ్డే నాగభూషణ, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, రవీంద్రనాథ్‌రెడ్డి, లోలూరు నారాయణస్వామి, తరిమెల చిరంజీవి, దాసు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన టీడీపీ నేతలు

శింగనమల, మే 28 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరా సముద్రం మండలం నీలారెడ్డిపల్లిలో టీడీపీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శత జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న జలాలపురం సుధాకర్, సత్తి, గోపాల్, ఓబులేసు, ధనుంజయ, ఆదిమూర్తి, జయసింహనాయుడు, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నీలారెడ్డిపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పిడుగు పడి ఇద్దరు యువకులు మృతి

శింగనమల, మే 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపడి ఇద్దరు యువకులు మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. ఉల్లికల్లు గ్రామానికి చెందిన వరసకు సోదరులైన వడ్డే బాలకృష్ణ (35), వడ్డే గౌరి శంకర్ (20) తరుణ్‌కుమార్ వీరు ముగ్గురు సాయంత్రం కూలీలను పిలుచుకుని తోట వద్ద పని చేయిస్తుండగా ఉన్నఫలంగా వర్షం రావడంతో వారు ముగ్గురు చెట్టుకిందకు వెళ్లారు. అకస్మాత్తుగా పిడుగుపడి క్షణాల్లో వడ్డే బాలకృష్ణ, వడ్డే గౌరి శంకర్ మృతి చెందారు. తరుణ్ కుమార్ క్షేమంగా అపాయం నుంచి బయటపడ్డాడు. గ్రామానికిచెందిన ఆదెమ్మకు ఇద్దరు కుమారులు కాగా అందులో బాలచంద్ర పెద్దకు మారడు, రెండో కుమారుడు బాలకృష్ణకు వివాహమై ఒక కూతురు, మల్లికార్జున -శివ మ్మల ఏకైక కుమారుడు గౌరిశంకర్ మృతి చెందడంతో వారిని ఓదార్చ డం ఎవరితరం కాలేదు. వారిని చూడటానికి వచ్చిన గ్రామస్తులు కంట తడిపెట్టారు.

పిడుగు పాటుకు మృతి చెందిన బాలకృష్ణ, గౌరి శంకర్

మాజీ మంత్రి పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆవుల కృష్ణయ్య

గార్లదిన్నె, మే 28 ప్రభాతవార్త

రాజమహేంద్ర వరంలో బివిఆర్ కన్వెన్షన్ హాల్‌లో మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకల సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అనంతపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి పరిటాలసునీతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆవుల కృష్ణయ్య

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అనంతపురం అర్బన్, మే 28 ప్రభాతవార్త

నగరంలో ఆదివారం నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధికార ప్రతినిధులు సరిపూటి రమణా నారాయణ స్వామి యాదవ్ నందమూరి తారకరాముని విగ్రహంకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరిపూటి రమణ మీడియాతో మాట్లాడుతూ.. చలనచిత్ర పరిశ్రమలో మకుటం లేని మహారాజు గా ఉండడమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పక్కా ఇల్లు ఉచిత దోవతి చీర రైతులకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు రంగాచారి సీసాల శీనా, రాష్ట్రరైతు కార్యనిర్వహణ కార్యదర్శి వేంకటేశ్వరనాయుడు బొమ్మినేవీ శివ కుంచెము వేంకటేష్ జేయం బాషా సరిపూటి శ్రీకాంత్, ఎన్‌బి కె నారాయణస్వామి, సిరిసాల రాంబాబు, మనోహర్ రాఘవ నాయుడు, యస్‌యం బాషా, జాంబవంతుడు, బోయ రాము, రవి, చౌదరి స్టోర్ శీన, నాగ రాజునాయుడు, చేరుకుతోట పవన్, గుడిపూటి శీన, శ్రీనివాస్ చౌదరి, ఓబుల్‌రెడ్డి, పరంధామ, జెన్నే మురళీ, మాజీ కోఆప్షన్ మెంబర్ షరీ నాదేవి, శోభ, రాజీవ్‌కాలనీ అశోక్, ముభారక్, బోయ రవి, డిష్ రామాంజి, దినేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన యూపిఎస్సీ అబ్జర్వర్ ప్రవీణ్‌కుమార్

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపిఎస్సీ) ఆధ్వర్యంలో జరుగుతున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను ఆదివారం రోజు యూపిఎస్సీ అబ్జర్వర్, ఏపిఐఐసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఐఎఎస్, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్కేయూ, ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులకు ఏర్పాటు చేసిన వసతులపై అక్కడి అధికారులను జిల్లా యూపిఎస్సీ అబ్జర్వర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు రాస్తున్న తీరును జేసితో కలిసి నిశితంగా పరిశీలించారు. ఆదివారం ఉదయం నిర్వ హించిన 8 పరీక్ష కేంద్రాలలో 3213 మంది అభ్యర్థులకుగాను 1814 మంది (56.45శాతం) అభ్యర్థులు హాజరు కాగా 1399 మంది గైర్హాజరయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన 8 పరీక్ష కేంద్రాలలో 3213 మంది అభ్యర్థులకు గాను 1788 మంది (55.64శాతం) అభ్యర్థులు హాజరు కాగా 1425 మంది గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, ట్రైనీ కూశాల్ జైన్, అనంతపురం ఏపిఐఐసి జోనల్ మేనేజర్ వరప్రసాద్, ఆర్డిఓ మధుసూధన్, ఆన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవన్ సాక్షిగా రాష్ట్రపతిని కించపరిచారు
- ఆదివాసీలనే అవమానిస్తున్నారు - సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త

దేశ అత్యున్నత స్థాయిలో ఉన్న రాష్ట్రపతతికే అవమానభారం తప్పలేదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండిపడ్డారు. ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో ఆర్భాటంగా నూతన పార్లమెంట్ భవన్ ప్రారంభించిన సందర్భంగా ఆదివాసీ మహిళ రాష్ట్రపతి అన్న వివక్షత కారణంగా ఆహ్వానం లేకపోవడాన్ని నిరసిస్తూ నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి జేఏసీ ఆధ్వర్యంలోనిర్సన తెలిపారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. మొట్టమొదటి తొలి మహిళ అందులో గిరిజన స్త్రీ రాష్ట్రపతిని చేయడంతో దేశంలోని సబ్బండ కులాల హర్షం వ్యక్తం చేశాయి. ఈ సంతోషంపై కొంత కాలానికి నిప్పులు చిమ్మారని ఆవేదన వ్యక్తం చేశారు. అధునాతనంగా నిర్మించిన పార్ల మెంట్ భవన ప్రారంభిచాల్సిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముని విస్మ రించ డం స్త్రీ మూర్తులను అవ మాన పరిచినట్లేనన్నారు. కార్యక్రమంలో వివిధకుల, ప్రజా, సంఘాల నాయకులు మహ్మద్ ఇర్ఫాన్, ఎం.నారాయణస్వామి, ఎం ఎండి ఇమామ్, గణేష్‌నాయక్, రామాంజినేయులు, చెన్నకేశవ, రామకృష్ణ, ప్రతాప్, రమేష్, భగవాన్, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సాకే హరి తదితరులు

ప్రాంత అభ్యాస వర్గ సమావేశాలను జయప్రదం చేయండి - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం, సత్య సాయి జిల్లాల ఉమ్మడి సమావేశం ఆదివారం అనంతపురం స్థానిక ఆపస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏదో ఒక ప్రాంతంలో అభ్యాస వర్గ నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈ విద్యా సంవతసర అభ్యాస వర్గ ప్రశాంత నిలయం అయిన పుట్టపర్తిలో నిర్వహించాలని రాష్ట్ర శాఖ నిర్ణయించిన ప్రకారం పుట్టపర్తి జిల్లాలో జరిగే కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుంచి ఆపస్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనిజయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కావున వేసవి సెలవులలో 30, 31వ తేదీన జరిగే అభ్యస వర్గ కార్యక్రమాన్ని పుట్టపర్తిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర ప్రసాద్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అమరా, చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, హర్ష, రమేష్, అరవింద్, మున్నగువారు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అపస్ నాయకులు

తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అనంతపురం అర్బన్, మే 28 ప్రభాతవార్త

.తెలుగు యువత అధికార ప్రతినిధి బండినాగ ఆధ్వర్యంలో లలిత కళాపరిషత్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని స్థానిక లలితకళాపరిషత్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి బంగినాగ మాట్లాడుతూ.. తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగుజాతి ఔనత్యాన్ని దశదిశల చాటిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జనసేన సంఘం అధ్యక్షులు దాసగాని కుళ్లాయప్ప, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెపి.నారాయణస్వామి, ఎమ్మార్పిఎస్ నాయకులు రమేష్, నాగార్జున, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు జిట్రా రామ్మోహన్, చిన్న ఆంజినేయులు, మల్లీ, ఎల్లన్న, ఆర్పిఎస్ నాయకులు శ్రీరాములు, రాష్ట్ర నాయకులు ఐఎంఎం బాషా, సాధిక్ వలి, మునీర్‌బాషా, పెద్ద ఎత్తున దళిత బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలను నిర్వహిస్తున్న తెలుగు యువత నేతలు

పరిటాలసునీత జన్మదిన వేడుకలు

రాప్తాడు, మే 28 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ ఇన్ చార్జ్, మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలను రాజమండ్రిలో టీడీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా సునితమ్మతో కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, పరిటాల శ్రీరామ్, రాజ మండ్రి నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కోనేరు మురళీ, రాప్తాడు, ధర్మవరం, నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బాలకృష్ణ, శ్రీరామ్‌లు

కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

మాజీ మంత్రి పరిటాల సునీత సుఖ సంతోషాలతోఉండాలి.
రాచానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బందెల మంజునాథ్.

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ టిడిపి నాయకురాలు, మాజీ మంత్రి పరిటాల సునీత సుఖ సంతోషాలతో నూరేళ్ళు ఉండాలని రాచానపల్లి గ్రామ కమిటీ అధ్య క్షులు బందెల మంజునాథ్, టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన సందర్భంగా రాచానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బందెల మంజునాథ్, టిడిపి నాయకులు ఆమెకు పుష్పగుచ్చాం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. పరిటాల సునీత సుఖ సంతోషాలతోను, నూరేళ్లు ఆరోగ్యం గాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.